జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 5 ఆగస్టు 2026
పేజీలు : 8




## మంచిర్యాల ప్రజలకు వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలి



# సోన్ మండల కేంద్రంలో పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు సంబంధించిన వివరాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులంతా క్రమం తప్పకుండా బడికి వచ్చే విధంగా చూడాలన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీటి విడుదల



బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 100 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు. వ్యవసాయానికి సాగునీరు అత్యంత కీలకమైన నేపథ్యంలో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు.

# అనమలిస్ వివరాలు సరిచేయాలి




ఆసిఫాబాద్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో అనమలిస్ జాబితాలో ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు.

# నేటి నుంచి జంతర్‌మంతర్‌లో సహారా బాధితుల నిరవధిక ధర్నా

## మంచిర్యాల నుంచి భారీగా తరలిన బాధితులు

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆగస్టు 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న సహారా బాధితుల నిరవధిక ధర్నాలో పాల్గొనేందుకు మంచిర్యాల జిల్లా కేంద్రం నుంచి సహారా బాధితులు, ఏజెంట్లు, సిబ్బంది, డిపాజిటర్లు మంగళవారం తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలులో న్యూఢిల్లీకి భారీగా బయలుదేరారు. సహారా ఇండియాలో డిపాజిట్లు చేసిన ప్రజలకు న్యాయం చేయాలని, మెచ్యూరిటీ పూర్తయిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వారు ఢిల్లీకి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సహారా బాధితుల సంఘం, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ దేశంలోని 29 రాష్ట్రాల్లో సహారా ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి గడువు పూర్తయినప్పటికీ ఇప్పటికీ తమకు రావాల్సిన సొమ్ము అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది డిపాజిటర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని డిపాజిటర్లకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా సహారా ఇండియాలో విధులు నిర్వహిస్తున్న సుమారు 15 లక్షల మంది సిబ్బంది ఉపాధి, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. డిపాజిటర్లతో పాటు సహారా సిబ్బంది సంక్షేమాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అలాగే సుప్రీంకోర్టు తక్షణమే జోక్యం చేసుకుని దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 13 కోట్ల మంది సహారా బాధితులకు రావాల్సిన రూ.40 వేల కోట్ల బకాయిలను విడుదల చేసి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సహారా సంస్థలో పనిచేస్తున్న 15 లక్షల మంది సిబ్బంది సమస్యలను కూడా అత్యవసరంగా పరిష్కరించాలని



కోరారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కూడా సహారా బాధితులు, సిబ్బంది సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పార్లమెంట్‌లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సహారా పేమెంట్ల సాధనే లక్ష్యంగా జంతర్‌మంతర్ వద్ద ఆగస్టు 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల పాటు నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నట్లు సహారా ఏజెంట్లు, డిపాజిటర్లు తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొనేందుకు పెద్దపల్లి నుంచి బెల్లంపల్లి వరకు సుమారు 250 మంది సహారా ఏజెంట్లు, డిపాజిటర్లు, బాధితులు న్యూఢిల్లీకి తరలివెళ్లినట్లు వెల్లడించారు. తమకు రావాల్సిన పేమెంట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నిరవధిక ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు.మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో సహారా బాధితులు, ఏజెంట్లు నినాదాలు చేస్తూ ఢిల్లీకి బయలుదేరారు "సహారా బాధితులకు న్యాయం చేయాలి", "మెచ్యూరిటీ డిపాజిట్లను వెంటనే చెల్లించాలి", "సహారా సిబ్బందిని ఆదుకోవాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సహారా మేనేజర్ ఎస్.టి. రావు, కళ్యాణ్‌తో పాటు పలువురు సహారా ఏజెంట్లు, సిబ్బంది, డిపాజిటర్లు, సహారా బాధితులు పాల్గొన్నారు.

# గంగాదేవి బోనాలను విజయవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా తెలంగాణ గంగాపుత్ర సంఘం పిలుపు



**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 5 (బుధవారం) నిర్వహించనున్న శ్రీ గంగాదేవి బోనాల జాతరను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ గంగాపుత్ర సంఘంస ఘం నాయకులు గంగాపుత్రులు, పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గంగాదేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి అమ్మవారి కృపా కటాక్షాలను పొందాలని కోరారు. గంగాదేవి ఆశీర్వాదం గంగాపుత్ర సమాజంపై ఎల్లప్పుడూ ఉండేలా ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్‌తో పాటు గాండ్ల రాజ్‌కుమార్, సూర్ల శంకర్, గుమ్మల పోషం, అరెందుల రాజేశం, శకపూరి భీమసేన్, సూర్ల రాజు, గాండ్ల శంకర్, సూర్ల బుచ్చయ్య, ఎల్లెల రమేష్, సూర్ల భీమయ్య, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన

### తల్లిపాలే శిశువుకు తొలి టీకా.. తొలి ఆహారం.. తొలి ప్రేమ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, జిల్లా సంక్షేమ శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై వైద్య నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, "తల్లిపాలే శిశువుకు తొలి టీకా, తొలి ఆహారం, తొలి ప్రేమ" అని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించాలని, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. బాటిల్ పాలు, పాలపొడి అలవాటు చేయవద్దని, శిశువుకు అవసరమైనప్పుడల్లా తల్లిపాలు ఇవ్వాలని



సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గు, జ్వరం, డయేరియా వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. అలాగే శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు . తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ప్రయోజనాలు ఉంటాయని, ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రక్తహీనత తగ్గడం, తల్లి-శిశువు మధ్య అనుబంధం మరింత బలపడడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని నవజాత శిశు విభాగాన్ని సందర్శించి అందుతున్న వైద్య




సేవలను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్ ద్వారా రోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమం ముగింపులో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ఆధ్వర్యంలో బాలింతలు, గర్భిణులకు అరటిపండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ సుప్రణ, డాక్టర్ సతీష్, జిల్లా సంక్షేమ అధికారి రాహుల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌వోలు నాందేవ్, పుట్ట సత్యనారాయణ, అల్లాడి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల అధ్యక్షుడు పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి టి. శ్రీనివాస్, ఎ. వెంకటేశ్వరరావు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి మధుసూదన్ రెడ్డి, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, నర్సింగ్ అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించకుంటే రేపటి నుంచి సమ్మె

## పది నెలలుగా జీతాలు లేక ఆర్పీల అవస్థలు.. అధికారులకు సమ్మె నోటీసు

**ఆసిఫాబాద్ ఆగస్టు 4 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పట్టణ వనరుల వ్యక్తులకు గత పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులు సమ్మె నోటీసు అందజేశారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా మిషన్ సమన్వయకర్త, మున్సిపల్ కమిషనర్, పట్టణ మిషన్ సమన్వయకర్తలను కలిసి నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 12 మంది పట్టణ వనరుల వ్యక్తులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత పది నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఐదు నెలలకు సంబంధించిన నిధులు వచ్చాయని అధికారులు చెబుతున్నప్పటికీ వేతనాలు మాత్రం చెల్లించలేదన్నారు. వేతనాలు చెల్లించాలని పలుమార్లు అధికారులను కోరినా సమస్య




పరిష్కారం కాలేదని తెలిపారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించకపోతే రేపటి నుంచి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. తమ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ వనరుల వ్యక్తుల సంఘం అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జ్యోతి, జయలక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీలత, రమా, షైమా, రాధ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో సాధారణం కంటే 10 శాతం అధిక వర్షపాతం

**సంచిత వర్షపాతంలో జిల్లాకు 22 శాతం అధిక నమోదు**

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం కురిసిన వర్షాలకు సంబంధించి జిల్లా అధికారులు మండలాల వారీ వర్షపాత నివేదికను విడుదల చేశారు. జిల్లాలోని 18 మండలాల్లో ఈరోజు సగటున 18.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, సాధారణ వర్షపాతం 17.2 మిల్లీమీటర్లు ఉండటంతో 10 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. మంగళవారం అత్యధికంగా భీమారం మండలంలో 50.5 మిల్లీమీటర్లు, జన్నారం మండలంలో 35.3 మిల్లీమీటర్లు, చెన్నూరు మండలంలో 24.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా లక్సెట్టిపేటలో 5.7 మిల్లీమీటర్లు, హాజీపూర్‌లో 10.1 మిల్లీమీటర్లు, మందమర్రిలో 10.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుంచి ఆగస్టు 4 వరకు జిల్లాలో సంచిత వర్షపాతం 627.3 మిల్లీమీటర్లు నమోదుకాగా, సాధారణ సంచిత వర్షపాతం 512.1 మిల్లీమీటర్లు మాత్రమే ఉండటంతో జిల్లా మొత్తంగా 22 శాతం అధిక (ఎక్సెస్) వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు .సంచిత వర్షపాతం ప్రకారం బెల్లంపల్లి మండలం 845.1 మిల్లీమీటర్లతో 76 శాతం అధిక వర్షపాతం నమోదు చేసి 'లార్జ్ ఎక్సెస్' విభాగంలో నిలిచింది. జన్నారం, హాజీపూర్, కాసిపేట, తాండూర్, మందమర్రి,




మంచిర్యాల, నస్పూర్, జైపూర్, లక్సెట్టిపేట మండలాలు 'ఎక్సెస్' విభాగంలో ఉన్నాయి. భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, నెన్నెల, భీమారం, చెన్నూరు, కోటపల్లి మండలాలు సాధారణ వర్షపాతం నమోదుచేయగా, దండేపల్లి మండలం 373.2 మిల్లీమీటర్లతో 25 శాతం లోటు వర్షపాతంతో 'డెఫిషియెంట్' విభాగంలో ఉన్నట్లు అధికారులు వివరించారు .జిల్లాలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, అయితే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## ఆపదలో పోలీసులకు అండగా నిలిచిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న పోలీసు సిబ్బందికి సకాలంలో సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్. విధి నిర్వహణలో భాగంగా ఆలుగామ గ్రామానికి వెళ్లిన కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎంబరి సజన్ కుమార్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన కానిస్టేబుళ్లను తన స్వంత కారులో



చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ఆపదలో ఉన్న పోలీసు సిబ్బందికి సమయస్ఫూర్తితో స్పందించి స్వయంగా ఆసుపత్రికి తీసుకెళ్లిన ఆయన సేవాభావాన్ని స్థానికులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ప్రజలకు మాత్రమే కాకుండా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు కూడా కష్టసమయంలో అండగా నిలవడం ఎంబరి సజన్ కుమార్ మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. పదవికంటే మానవత్వమే గొప్పదనే సందేశాన్ని తన సేవతో చాటుకున్న ఎంబరి సజన్ కుమార్‌కు పలువురు ప్రశంసలు తెలిపారు.

## పీకే ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌పై తప్పుడు ప్రచారం మానాలి

**జెన్‌కో వైఫల్యంగడం, సింగిల్ బిడ్డర్‌గా ఎస్సీసీఎల్ మిగలడమే కారణం**

**హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్**



**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజా జ్యోతి):** మణుగూరులోని పీకే ఓసీ–2 ఎక్స్‌టెన్షన్ బ్లాక్ సింగరేణికి దక్కడంలో ఏ ఒక్క కార్మిక సంఘం ప్రత్యేక పాత్ర లేదని, జరిగిన వాస్తవాలను కార్మికులకు స్పష్టంగా తెలియజేయాలని హెచ్ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. మంగళ వారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ బ్లాక్‌ను తామే సాధించామని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయ కులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని విమర్శించారు. వాస్తవానికి జెన్‌కో టెండర్ ప్రక్రియ నుంచి తప్పుకోవడం, వేలంపాటలో ఇతర పోటీదారులు లేకపోవడంతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) ఒక్కటే సింగిల్ బిడ్డర్‌గా మిగలడం వల్ల ఈ బ్లాక్ సింగరేణికి దక్కిందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏ కార్మిక సంఘం ఒత్తిడి, పోరాటం లేదా ప్రత్యేక కృషి కారణం కాదని స్పష్టం చేశారు. అయినప్పటికీ కొందరు నాయకులు "మేమే తెచ్చాం", "మా పోరాట ఫలితమే" అంటూ కార్మికులను తప్పుదారి పట్టించేలా ప్రచారం చేయడం బాధ్యతారా హిత్యమని అన్నారు. సింగరేణి అభివృద్ధికి ఉపయోగపడే ప్రతి నిర్ణయాన్ని హెచ్ఎంఎస్ స్వాగతిస్తుందని, అయితే జరిగిన వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లేదా సంఘ ప్రయోజనాల కోసం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కార్మికులకు నిజానిజాలు తెలియజేయడం ప్రతి కార్మిక సంఘం బాధ్యత అని రియాజ్ అహ్మద్ అన్నారు .

## విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలి ఖమన సర్పంచ్ సునీత

**ఉన్నత లక్ష్యాలు సాధించండి – సర్పంచ్ సునీత పిలుపు**

**ఖమనలో బాలల సభ – విద్య ప్రాముఖ్యతపై అవగాహన**



**ఆసిఫాబాద్ ఆగస్టు 4 ప్రజా జ్యోతి** విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఖమన గ్రామ సర్పంచ్ సునీత పిలుపునిచ్చారు. మంగళవారం ఖమన గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బాలల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ విద్యయే ప్రతి విద్యార్థికి ఆయుధమని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువు మానేసి పనికి వెళ్లొద్దని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లహు కుమార్, కార్యదర్శి మడవి విలాష్, ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య, అంగన్‌వాడీ టీచర్లు పొచ్చు బాయి, నిర్మల, చంద్రకళ, విజయ లక్ష్మితో పాటు గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధి, రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి

## సింగరేణికి కేంద్రం వరుసగా కోల్ బ్లాకులు కేటాయిస్తోంది

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ అభివృద్ధి, రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వరుసగా కోల్ బ్లాకులను కేటాయిస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మణుగూరు పీకేఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి బిడ్డింగ్ లేకుండా సింగరేణికి గతంలో తాడిచెర్ల-2 కోల్ బ్లాక్, తాజాగా మణుగూరు పీకేఓసీ-2 డిప్ సైడ్ కోల్ బ్లాక్‌ను కేటాయించిందన్నారు. ఈ బ్లాక్ ద్వారా సుమారు 30 సంవత్సరాల పాటు 180 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని, సింగరేణికి రూ.42,360 కోట్ల ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్ల ఆదాయం లభించడంతో పాటు సుమారు 2,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచెర్ల-2, మణుగూరు పీకేఓసీ-2 కోల్ బ్లాకులను సింగరేణికి కేటాయించారని తెలిపారు. ఈ మూడు కోల్ బ్లాకుల ద్వారా మొత్తం 860 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 6,500 మందికి ఉపాధి, సింగరేణికి రూ.1,95,510 కోట్ల



ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.48 వేల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై రఘునాథ్ వెరబెల్లి విమర్శలు చేశారు. 2023 ఎన్నికల ముందు వివిధ బ్యాంకులకు రూ.470 కోట్లకు పైగా బకాయిలు ఉన్న ప్రేమ్ సాగర్ రావు, ఏడాదిన్నర వ్యవధిలో ఆ మొత్తాన్ని ఎలా చెల్లించారో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పుకునే ప్రేమ్ సాగర్ రావుపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సీఆర్ఆర్‌టీ వరం




## - కరీంనగర్ మెడికవర్ వైద్యుల వెల్లడి

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 04 ప్రజాజ్యోతి** అవయవాల పనితీరు దెబ్బతిని ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్‌టీ) ఆధునిక ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఈ చికిత్స ఆశాకిరణంగా మారుతోందని వారు వెల్లడించారు. మంగళవారం మంచిర్యాలలోని ఓ హోటల్‌లో సీఆర్ఆర్‌టీ యంత్రం పనితీరు, వినియోగం, ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు వివరించారు. తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు ఒక్కసారిగా దెబ్బతినడం సాధారణమేనని, అలాంటి సమయంలో సాధారణ డయాలసిస్‌ను తట్టుకునే పరిస్థితి చాలామందికి ఉండదని వైద్యులు తెలిపారు. అలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సీఆర్ఆర్‌టీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక యంత్రం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూ 24 గంటలపాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని వివరించారు. దీంతో శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విషతుల్యాలు, అదనపు ద్రవాలు క్రమంగా తొలగిపోవడంతో రోగి శరీరంపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు.సీఆర్ఆర్‌టీ చికిత్స వల్ల గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండా కాపాడటంతో పాటు అవి తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు అవకాశం పెరుగుతుందని వైద్యులు వెల్లడించారు. రోగి శారీరక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నెమ్మదిగా, నిరంతరాయంగా చికిత్స అందించడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల్లో కోలుకునే అవకాశాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్‌టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు పలువురు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులను వైద్య బృందం సమిష్టి కృషితో కాపాడగలిగామని వారు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన చికిత్స అందించడం, నిపుణుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బహుళ అవయవాల పనితీరు దెబ్బతిన్న రోగుల చికిత్సలో సీఆర్ఆర్‌టీ కీలకంగా మారిందని వివరించారు.ప్రజల్లో ఈ చికిత్స విధానంపై సరైన అవగాహన పెంపొందించడం కూడా అవసరమని వైద్యులు సూచించారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదిస్తే రోగిని కాపాడే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హరీష్ పబ్బ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీలో చేరేందుకు సదావకాశం...

## అవకాశాన్ని వినియోగించుకోవాలి

### మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ




**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న ఎస్సీ సీట్ల భర్తీకి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ మంగళవారం తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌డీఎస్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంజెడ్‌సీ), బీకాం (బిజినెస్ అనలిటిక్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఏ (హెచ్‌ఈపీ) కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. అడ్మిషన్ కోసం పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తీసుకుని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే అడ్మిషన్ పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా సయ్యద్ రిజ్వాన్



**కెరమెరి ఆగస్టు 4 ప్రజా జ్యోతి** నూతన ఉప సర్పంచుల ఫోరం కెరమెరి మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం మండల అధ్యక్షుడిగా సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా పతంగే లింబదాస్, ప్రధాన కార్యదర్శిగా సూర్యావంశీ పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా మోహార్లే మోహన్, కోశాధికారిగా వాగ్మరే శ్రీకాంత్ ఎన్నికయ్యారు. సభ్యులుగా మడవి తుకారాం, బాంనే సాగర్, జాదవ్ దిలీప్, ఆత్రం బారికరావు, మోహార్లే రాందాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్ మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచులందరినీ ఒకే వేదికపై కి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఉప సర్పంచులకు ప్రభుత్వపరంగా రావాల్సిన గుర్తింపు, అధి కారాల సాధన కోసం ఫోరం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగి స్తామని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పీలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతిరాం, కెరమెరి సర్పంచ్ పెం దోర్ ఆనందరావు, ఇందాపూర్ సర్పంచ్ బుచ్చయ్య, నాయకులు ఆత్రం రాము, షైక్ మున్ను, ఆడ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రజలకు వెంటనే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలి

## బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం





**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** గత వారం రోజులుగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రతి కాలనీకి తాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ మాజీ అధ్యక్షుడు గాదె సత్యం మాట్లాడుతూ, వారం రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారని, మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు సమస్యను తక్షణమే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు క్రమబద్ధంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం మున్సిపల్ యంత్రాంగం బాధ్యత అని, తాగునీటి సమస్యను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వెనుకాడదని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, పెట్టం స్వరూప-లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీకేఓసీ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం బీఎంఎస్ పోరాట ఫలితం



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్



**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** మణుగూరులోని పీకేఓసీ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం బీఎంఎస్ నిరంతర పోరాటం, కేంద్ర ప్రభుత్వ చొరవ ఫలితమేనని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్ అన్నారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షుడు బి. రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించిన ఆనందోత్సవాల్లో బాణాసంచా కాల్చి, కార్మికులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్, తెలంగాణలోని తాడిచర్ల-2 కోల్ బ్లాక్ తర్వాత ఇప్పుడు పీకేఓసీ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ కూడా సింగరేణికి దక్కడంతో సంస్థ భవిష్యత్‌కు బలమైన భరోసా లభించిందన్నారు. ఈ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్ర స్థాయిలో కృషి చేసిన బీఎంఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి, అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్లాక్‌లో 180 మిలియన్ టన్నుల జీ-8 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 25 సంవత్సరాల పాటు గని కార్యకలాపాలు కొనసాగనున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రెండు వేల మందికి ఉపాధి, రూ.43 వేల కోట్లకు పైగా ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు పైగా ఆదాయం సమకూరే అవకాశముందని వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, టీఎస్ పవన్ కుమార్, అజ్మీరా వెంకటేశ్వర్లు, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, శైలేష్ కిరణ్, కోదండరాం, బాలకృష్ణ, కోల హరీష్, ఠాగూర్, రాజేందర్, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, వడ్డీ కాసులు, వీర కుమార్, ఏ. మోహన్, శ్రావణ్ కుమార్, రాజేష్, నరేష్, అల్లి ప్రకాశ్, ఆత్రేయ, దినేష్, సుధాకర్, అశోక్, భీమన్న, రాము, కిరణ్, నాగేశ్వర్ నాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు



**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఠాగూర్ స్టేడియం యోగా హాల్లో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, త్వరలో 22 వార్డులకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మున్సిపల్ ఇన్‌చార్జిగా మారపల్లి సాయికుమార్, కో ఇన్‌చార్జిలుగా రేణికుంట్ల సాయి అఖిల్, కవంపల్లి ప్రవీణ్, రేణికుంట్ల విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడి సారంగం, రాచర్ల సురేష్, పుల్లూరి కళ్యాణ్, కన్నూరి రాజేందర్, కాదాసి సంపత్, సరిగొమ్ముల రమేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

### నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి





**ఆసిఫాబాద్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీ, హాస్టల్, ఆసుపత్రి వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలు, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత ఇంజనీర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎంతో కీలకమన్నారు. నిర్దేశించిన గడువులోగా పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు

## కమిషనర్ తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజలను, ప్రజాప్రతినిధులను, మున్సిపల్ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడిన తాము ఇప్పుడు కమిషనర్ నుంచి ప్రజలను కాపాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని డిమాండ్ చేశారు. ప్రజలు అవినీతి అధికారులకు భయపడకుండా అవసరమైతే చైర్‌పర్సన్, పోలీస్, జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు భూమన్న గౌడ్, వెన్నంక శ్రీను, కృపానందం, బొబ్బర స్వర్ణలతతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం కార్మికుల హక్కులు స్థానిక యువత ఉద్యోగాలపై.....

**ఎన్టీపీసీ ఛైర్మన్‌తో ఎంపీ గడ్డం వంశీ కీలక భేటీ**



**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** రామగుండం ప్రాంత కార్మికుల సమస్యల పరిష్కారం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ మంగళవారం ఎన్టీపీసీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గుర్‌దీప్ సింగ్‌ను కలిసి పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గ్రేడ్-బి రేటింగ్ కల్పించి, న్యాయమైన వేతనాలు, సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు అవసరమైన మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌ను ఈఎస్ఐ ఆసుపత్రి ద్వారా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈఎస్ఐ సౌకర్యం ఉన్నప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో అదనపు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితిని నివారించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎన్టీపీసీ యాజమాన్యాన్ని కోరారు. అదేవిధంగా ఎన్టీపీసీలో నిర్మాణంలో ఉన్న 800ఐ3 మెగావాట్ల సూపర్ థర్మల్ విస్తరణ ప్రాజెక్టులో స్థానిక యువతకు తొలి ప్రాధాన్యం కల్పించి భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ విజ్ఞప్తి చేశారు. రామగుండం ప్రాంత అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ఎన్టీపీసీ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ కోరినట్లు తెలిపారు.

# భద్రతా పక్షోత్సవాల్లో రెండు బహుమతులు శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణం

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న శ్రీరాంపూర్ ఏరియా మరోసారి తన ప్రతిభను చాటుకుందని, 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో ఆర్కే-7 గని రెండు ప్రతిష్ఠాత్మక బహుమతులు సాధించడం గర్వకారణమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈసారి భద్రతా పక్షోత్సవాల్లో మొదటి బహుమతి సాధించడంతో పాటు ఆర్కే-7 గని ఫైవ్ స్టార్ రేటింగ్ను కూడా దక్కించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7 గనిలో 2025--26 వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన విజయాల సందర్భంగా మంగళవారం అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం మునిగంటి శ్రీనివాస్ భద్రతా కమిటీ సభ్యులు, అధికారులు, ఉద్యోగులను అభినందించి బహుమతులను అందజేశారు. 2025--26 వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో ఆర్కే-7 గని గ్రూప్-1 విభాగంలో ఓవరాల్ ద్వితీయ బహుమతి, సాండ్ స్టోవింగ్ విభాగంలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. జూలై చివరి వారంలో ఆర్జీ-1 ఏరియాలో జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో డీజీఎంఎస్ అధికారుల చేతుల మీదుగా ఆర్కే-7 గని అధికారులు ఈ అవార్డులను స్వీకరించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని మంగళవారం గని ప్రాంగణంలో ఉద్యోగులు, అధికారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని పెద్ద భూగర్భ గనుల్లో గ్రూప్-1 విభాగంలో ఆర్కే-7 గని రెండవ బహుమతి, సాండ్ స్టోవింగ్‌లో మొదటి బహుమతి సాధించడం విశేషమన్నారు. సింగరేణిలో అత్యధిక భద్రతా బహుమతులు శ్రీరాంపూర్ ఏరియాకు రావడం ఇక్కడ భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. జీఎం నుంచి కింది స్థాయి ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరి సమిష్టి కృషి, క్రమశిక్షణ, నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి రాబోయే భద్రతా పక్షోత్సవాల్లో మొదటి స్థానం సాధించడమే కాకుండా ఫైవ్ స్టార్ రేటింగ్ను కూడా దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మణుగూరు పీకే ఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ను సింగరేణికి కేటాయించడం ప్రతి సింగరేణి ఉద్యోగి ఆనందించాల్సిన విషయమని అన్నారు. సింగరేణి పరిధిలోని ఇతర బొగ్గు బ్లాకులు కూడా సంస్థకే దక్కాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఆర్కే-7 గనిలో మెరుగైన వర్కింగ్ ప్లేస్‌లు ఉన్నాయని, అవసరమైన మెటీరియల్, పనిముట్లు, సౌకర్యాలను యాజమాన్యం అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఉద్యోగులు కోరిన వెంటనే అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఇక ఉద్యోగులు తమ బాధ్యతగా 100 శాతం భద్రతతో కూడిన నాణ్యమైన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా గత నెలలో ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు జీఎం మునిగంటి శ్రీనివాస్ ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, మేనేజర్ తిరుపతి, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొట్టె కిషన్‌రావు, రక్షణ అధికారి సంతోష్, సంక్షేమ అధికారి సంతన్, పిట్ కార్యదర్శి సారయ్య, అధికారులు, ఉద్యోగులు, భద్రతా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనమలిస్ వివరాలు సరిచేయాలి




**క్షేత్రస్థాయిలో పరిశీలించి లోపాలు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో అనమలిస్ జాబితాలో ఉన్న వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, చెన్నూరి కిష్టయ్యలతో కలిసి తహసీల్దార్లు, సూపర్‌వైజర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లు సమర్పించిన ఎన్యుమరేషన్ ఫారాల్లోని వివరాలను బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పుట్టిన తేదీ లేకపోవడం, వివరాల్లో వ్యత్యాసాలు, లింగ వివరాల్లో తప్పులు, సంతకాలలో లోపాలు వంటి అనమలిస్ సమస్యలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. బీఎల్ఓలు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిర్వహించిన సమావేశాల మినిట్స్‌ను ఏజెంట్ల సంతకాలతో సిద్ధం చేసి వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలిపారు.అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, 85 ఏళ్లు పైబడిన ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తహసీల్దార్లు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఒడిశాలోని నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు సింగరేణి ఉద్యోగుల డిప్యుటేషన్

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) కార్పొరేట్ పర్సనల్ మేనేజ్‌మెంట్ విభాగం పరిపాలనా ఉత్తర్వులు జారీ చేస్తూ ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లా నైనీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో విధులు నిర్వహించేందుకు సంస్థలోని వివిధ ఏరియాలు, విభాగాల నుంచి 12 మంది ఉద్యోగులను డిప్యుటేషన్‌పై పంపుతున్నట్లు ప్రకటించింది. డిప్యుటేషన్‌కు ఎంపికైన వారిలో కార్పొరేట్ కార్యాలయం నుంచి నలుగురు, భూపాలపల్లి (బీపీఏ) ఏరియా నుంచి ఒకరు, మందమర్రి (ఎంఎన్‌జీ) ఏరియా నుంచి ఒకరు, యెల్లందు (వైఎల్‌డీ) ఏరియా నుంచి ఒకరు, రామగుండం-2 (ఆర్‌జీ-2) ఏరియా నుంచి ఇద్దరు, శ్రీరాంపూర్ (ఎస్ఆర్‌పీ) ఏరియా నుంచి ముగ్గురు ఉన్నారు. వీరు 2026 ఆగస్టు 10 నుంచి 2027 ఫిబ్రవరి 9 వరకు డిప్యుటేషన్‌పై పనిచేయనున్నారు. డిప్యుటేషన్ కాలంలో ఉద్యోగుల వేతనం, సర్వీస్ నిబంధనలు, కేటగిరీలో ఎలాంటి మార్పు ఉండదని, నైనీ ఓపెన్‌కాస్ట్




ప్రాజెక్టులో అమలులో ఉన్న పని వేళలు, విధి నిర్వహణ నిబంధనలు వర్తిస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే టీఏ, డీఏలు సింగరేణి టీఏ నిబంధనల ప్రకారం చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు.

## ఏజీఎంగా పదోన్నతి పొందిన సురేష్‌కు ఘన సన్మానం

**మంచిర్యాల, 4,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో ఏరియా ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ కు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) హోదా నుంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఏజీఎం)గా పదోన్నతి లభించిన సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పీ సీఎస్పీ ఇన్‌చార్జి సూపరింటెండింగ్ ఇంజనీర్ చంద్రలింగం, అదనపు ఇన్‌చార్జి గట్టపెల్లి దామోదర్ కుమార్, ఈఈ సద్దయ్య, పిట్ స్టోర్ కోటేశ్వరరావు సురేష్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పదోన్నతితో మరింత ఉన్నత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ



సందర్భంగా అధికారులు, సహోద్యోగులు సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం





**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, ఆగస్టు 4 ప్రజా జ్యోతి** ఈ నెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, 9 తెగల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు రాయి సెంటర్ మేడిలతో కలిసి ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో గిరిజన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు, ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని 9 తెగల ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి తాగునీరు, భోజనం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

**ఐకమత్యంతో విజయవంతం చేయాలి**

ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు ఐకమత్యంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. వేడుకల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు సిడాం అర్జు, బుర్స పోచయ్య, కుర్సింగ మోతిరామ్, మడావి నర్సింగ్‌రావు, చాహకటి దశ్రు, కొడప విశ్వేశ్వర్‌తో పాటు 9 తెగల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్ల అందజేత




**రామకృష్ణాపూర్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** అబ్దుల్ మజీద్ 63వ జయంతిని పురస్కరించుకుని క్యాతనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ లాడెన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాడెన్ మాట్లాడుతూ, తవక్కల్ స్కూల్ వ్యవస్థాపకుడు అబ్దుల్ మజీద్ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడంతో పాటు సమాజ సేవలో విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై దాడి కేసులో రేంజ్ అధికారి సస్పెన్షన్.

**అటవీశాఖ అధికారుల తీరు మార్చుకోవాలి.ఎమ్మెల్యే**





**జన్నారం,ఆగస్టు4(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చేపల వేటకు వెళ్లిన నాయకపు గూడ ఆదివాసీలపై దాడి చేసిన ఇంధనపెల్లి రేంజ్ అధికారి గోదారి లక్ష్మీనారాయణ ను సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం జోన్ సిసిఎఫ్ ప్రభాకర్ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సస్పెన్షన్ కు సంబంధించిన ఉత్తర్వులను విలేకరులకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసులపై దాడి చేసిన ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ సస్పెన్షన్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అలాగే తపాలాపూర్, జన్నారం, ఉడుంపూర్ రేంజ్ అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్ డి పి టి శాంతారామ్ ను కూడా ఇక్కడి నుండి బదిలీ చేసే వరకు విడిచి పెట్టేదే లేదని, తమ ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. అంతేకాకుండా సోమవారం రోజు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న కుల సంఘాలకు, వ్యాపారస్తులకు, వివిధ పార్టీలకు చెందిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం లో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నందు నాయక్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, సయ్యద్ ఫసి ఉల్లా, సయ్యద్ ఇసాక్, మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, సోహెల్ షా,అజ్మత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ల పంపిణీని పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్.

మందమర్రి,ఆగష్టు 04(ప్రజాజ్యోతి ):మందమర్రి మున్సిపాలిటీలో జరుగుతున్న చేయూత పింఛన్ల పంపిణీ, లైవ్ ఆథెంటికేషన్, మరణాల నమోదు, కొత్త పింఛన్ల అర్హత నిర్ధారణకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ పనులను డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ) మహమ్మద్ విలాయత్ అలీ మంగళవారం పరిశీలించారు.లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదే సందర్భంగా హరితహారం, వనమహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, ఫాగింగ్ తదితర మున్సిపల్ కార్యక్రమాల అమలును సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని పనులను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డీఆర్‌డీఏ డీపీఎం



డి.అన్నాజీ, పింఛన్ల విభాగం సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, డేటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధనపల్లి రేంజ్ అధికారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆదివాసి సంఘాల నాయకుల డిమాండ్

జన్నారం,ఆగష్టు4(ప్రజాజ్యోతి) ఆదివాసీలపై దాడి చేసిన జన్నారం మండలంలోని ఇంధనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ ను సస్పెండ్ చేయడమే కాకుండా అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ పలు ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఆదివాసి సంఘ నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లిన యువకులపై ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ విచక్షణారహితంగా దాడికి పాల్పడి దుర్భాషలాడారని వారన్నారు. అడవి అంటేనే ఆదివాసులదని అడవిలో పుట్టి పెరిగిన తమకు అడవిపై సర్వ హక్కులు ఉన్నాయని టైగర్ జోన్ పేరుతో ప్రభుత్వం పలు ఆంక్షలు విధించి ఎన్నో జీవోలు జారీ చేసిన వాటికి కట్టుబడే అడవిలో జీవిస్తున్నామని అడవి తప్ప తమకేమీ తెలియని అమాయక గిరిజనులపై దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఎఫ్ ఆర్ వో ను సస్పెండ్ చేయడమే కాదు




ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ సార్మేడే పూసం సోనేరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు రాయి సీడం కాళీ, జన్నారం రాజ్ గోండు సేవా సమితి అధ్యక్షులు అడయి హనుమంతరావు, ఆదివాసి సేన మండల అధ్యక్షులు దుర్వ యశ్వంతరావు, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్య దర్శి మర్సుకోల వసంత్, జన్నారం విద్యార్థి సంఘం నాయకులు మండాడి జ్ఞానేశ్వర్,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వర్షానికి ఇల్లు కూలింది.. వికలాంగుడి బతుకు రోడ్డున పడింది!

"నాకు ఎవరూ లేరు.. ఆదుకోండి".. ప్రభుత్వ సాయం కోసం వికలాంగుడి కన్నీటి వేడుకోలు

కెరమెరి, ఆగష్టు 4 ప్రజా జ్యోతి ఇల్లు కూలడంతో ఓ వికలాంగుడి బతుకు రోడ్డున పడింది. తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా జీవిస్తున్న అతడికి ఉన్న ఒక్కగానొక్క గూడు కూడా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైంది. దీంతో తలదాచుకునేందుకు చోటు లేక బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందుతూ దీనస్థితిలో జీవనం సాగిస్తున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కన్నీటితో వేడుకుంటున్నాడు.కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన ధారావత్ తిరుపతి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగుడు. కొన్నేళ్ల క్రితం తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాథగా మిగిలాడు. అండగా నిలిచే వారు ఎవరూ లేకపోవడంతో తనకు ఉన్న చిన్న పెంకుటింట్లోనే జీవనం సాగిస్తూ వచ్చాడు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ ఇల్లు పూర్తిగా కూలిపోయింది.

"నాకు ఎవరూ లేరు.. ఆదుకోండి"

ఇల్లు కూలిపోవడంతో ప్రస్తుతం బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్న తిరుపతి తన పరిస్థితిని తలచుకుని కన్నీటి



పర్యంతమవుతున్నాడు. "అయ్యా.. నాకు ఎవరూ లేరు. నేను నడవలేను. వర్షానికి నా ఇల్లు కూలిపోయింది. దయచేసి నన్ను ఆదుకోండి" అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరుతున్నాడు. తనలాంటి నిరుపేద వికలాంగుడికి ప్రభుత్వం అండగా నిలిచి సొంత గూడు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

అధికారులు స్పందించాలని స్థానికుల విజ్ఞప్తి

తిరుపతి దీనస్థితిని చూసిన స్థానికులు చలించిపోతున్నారు. తల్లిదండ్రులు లేని అనాథగా, నడవలేని వికలాంగుడిగా ఉన్న అతడికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి తక్షణ సాయం అందించాలన

## ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.



జన్నారం,ఆగష్టు4(ప్రజాజ్యోతి)ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ లచ్చు గౌడ్ డిమాండ్ చేశారు.ఆగష్టు 2 మహబూబాబాద్ లో ప్రారంభమైన గౌడన్న చైతన్య బస్సు యాత్ర మంగళవారం రోజున జన్నారం మండలానికి చేరుకుంది.మండల గౌడ కులస్తుల తో కలిసి గౌడన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడుదారు విధానం, కార్పొరేషన్ శక్తుల విస్తరణ కారణంగా నేడు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సాంప్రదాయ వృత్తులతోపాటు, గౌడవృత్తి కూడా సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిపట్ల సామాజిక గౌరవం తగ్గడం, ప్రమాదాల బారిన పోవడం, అమ్మకాలపై ఉన్న కాంక్షల కారణంగా గీత కార్మికుల సంఖ్య రోజురోజుకు క్షీణిస్తుందని అన్నారు. తెలంగాణలో ప్రకృతి సిద్ధంగా పెరిగిన తాటి చెట్లు దాదాపు ఒక కోటి వరకు ఉన్నాయి. ఈ పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా లక్షలాదిమంది గీత కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్నాయని, ప్రధానంగా ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి రక్షించాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గౌడ్, బాలసాని శ్రీనివాస గౌడ్, రమేష్ గౌడ్, సంతే గౌడ్, నర్స గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి అధికారులకు మంత్రి గడ్డం వివేకానంద ఆదేశం.



మందమర్రి, ఆగష్టు 04 (ప్రజాజ్యోతి):ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద అధికారులను ఆదేశించారు.మంగళవారం మందమర్రి బీ-1 క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.చెన్నూరు నియోజకవర్గంలో అమృత్ 2.0 పథకం కింద రూ.100 కోట్లతో తాగునీటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మందమర్రి ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో 95 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. సమావేశంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం అందించాలి: అదనపు కలెక్టర్



**ఆసిఫాబాద్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఆదేశించారు. మంగళవారం ఆయన తుంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో 100 శాతం విద్యార్థుల నమోదు, హాజరు ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన అందించాలని, ఈ నెల 15 నాటికి అందరికీ రెండు జతల యూనిఫారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలుడి పై దాడి గాయం చేసిన కుక్క

**నివారణకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి**

**పట్టణ ప్రజలుఆగ్రహం డిమాండ్**






**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో కుక్కలు సైర విహారం చేస్తూ మనుషులను, పశువులను కరుస్తున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని శివాజీ నగర్ కాలనీకి చెందిన రుద్రాన్స్ అనే బాలుడిని సాయంత్రం దాడి చేసి పిచ్చికుక్క కరవడంతో, ఆ బాలుడు గాయాల అయ్యాయి బాలుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించి యాంటీ రాబిస్ చికిత్స జరిపించారు మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పట్టణంలోని కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిమాండ్ చేస్తున్నారు పట్టణంలో కోతులు కుక్కలు విచ్చలవిడిగా తయారయ్యాయని ఆరోపించారు

# గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి





**త్రాగునీరు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**జన్నారం,ఆగస్టు4(ప్రజాజ్యోతి)**జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రోజున మండల మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు. జన్నారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అటవీ శాఖ అధికారుల వేధింపులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.కిష్టాపూర్ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య,విద్యుత్ సమస్య ఉందని,అలాగే ఏటీసీ సెంటర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడంలేదని తెలుపగా, తహసిల్దార్ బక్కయ్య మాట్లాడుతూ విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కామన్ పెల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న 30 ఎకరాల ఇరిగేషన్ భూమి ఆక్రమణకు గురైందని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి విచారణ జరిపి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రోటీగూడ సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ గ్రామంలోని వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున బండోర్రె వాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరగా ప్రస్తుతం అది టెండర్ దశలో ఉందని త్వరలోనే బ్రిడ్జి పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కొత్తపేట సర్పంచ్ దినేష్ నాయక్ మాట్లాడుతూ ఏకో సెన్సిటివ్ జోన్ పేరుతో అటవి శాఖ అధికారులు ఇసుకను తీసుకురానివ్వకుండా ఇబ్బందుల కు గురిచేస్తున్నారని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని, త్రాగునీటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని కావున విద్యుత్ అధికారులు వెంటనే అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీర్చాలని విద్యుత్ అధికారులను హెచ్చరించారు. గ్రామాల్లో ఇనుప స్తంభాలు ఉన్నచోట వాటిని తొలగించి సిమెంటు స్తంభాలను వేయాలని తెలిపారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి ఇసుకను తీసుకు వస్తున్న సమయంలో అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించాలని అన్నారు. రానున్న రోజుల్లో జన్నారం మండలంలో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలను జన్నారం మండల కేంద్రానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తాసిల్దార్ బక్కయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ అల్లం రవి, ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**నేరడిగొండ, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చే వేలాది మంది ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, విడిసి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ మరియు పంచాయతీ కార్యదర్శి అరుణ్ ల దృష్టికి తీసుకెళ్లారు.స్థలం కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న సర్పంచ్ ఏలేటి నీలిమ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించి, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి అనువైన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేశారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు.ప్రజల దీర్ఘకాలిక సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్, పాలకవర్గానికి మండల కేంద్ర ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి కాంగ్రెస్ నేతల చేయూత.



**మందమర్రి, ఆగస్టు 04( ప్రజాజ్యోతి ):**మందమర్రి మార్కెట్ ప్రాంతంలోని డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన సుర వంశీ కుటుంబాన్ని పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి నిత్యావసర సరుకులను అందజేశారు.కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన యూత్ కాంగ్రెస్ నాయకుల ద్వారా సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వద్దూరి సునీల్, సోషల్ మీడియా ఇన్చార్జి మూడారపు శేఖర్, నాయకులు రాయబారపు కిరణ్, ఎం.డి. జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,

చైర్ పర్సన్ అంకం మౌనిక



**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనికలు మొక్కలు నాటారు సందర్భంగా ఆయన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటిన మొక్కలను కాపాడాలని అన్నారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవత్వ కార్యక్రమాలు జరుగుతుందని వర్షాకాలం ఆధారంగా మొక్కలు పెరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆయా ప్రభుత్వ ఇతరత్రా కార్యాలయాలతో పాటు గ్రామాల్లో పట్టణాల్లోని అన్ని వీధుల్లో మొక్కలు నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్ కౌన్సిలర్స్ బొప్పరపు సత్యవతి తొడసాం ఇందిరా మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ నాయకులు అంకం మహేందర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల కు ర్యాగింగ్ పై అవగాహన







**అదిలాబాద్ టౌన్, జులై 4 ( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ సేవా పథకం కింద మావల పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ అంశం మీద అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఎస్.ఐ. కె.రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు మనలోని చెడు ఆలోచనలకి దూరంగా ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహ భావంతో, సహకార దృక్పథంతో మెలగాలి అని, వారికి ఇబ్బంది కలిగించే ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడడం చట్ట రీత్యా నేరంగా పరిగణించ బడుతుందని, దానితో భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. అనిత ,ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే ప్రభావతి విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 7న మహాలక్ష్మి అమ్మవారి పండగ






**ఖానాపూర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లోని ఆనవాయితీగా జరిగే శ్రీశ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండగ ఉత్సవం ఈనెల ఆగస్టు 7 శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి అధ్యక్షులు బిసి రాజన్న కార్యదర్శి ద్యావతి రాజేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు తిమ్మాపూర్ శాంతినగర్ నుండి అమ్మవారికి ఒడి బియ్యం పట్టువస్త్రాలు తో ఊరేగింపుగా శివాజీ నగర్ లోని అమ్మవారి ఆలయానికి చేరుకోవడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో మేళ తాళాల డప్పు చప్పుల మధ్య పోతరాజుల విన్యాసం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మ వారపు మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ దయకు పాత్రులు కావాలని గ్రామ అభివృద్ధి కమిటీ కోరుతోంది

## భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన



**నేరడిగొండ, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):**మండలంలోని నాగమల్యాల్ గ్రామపంచాయతీలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూముల రీ-సర్వేపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామ ప్రజలకు రీ-సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. భూముల రీ-సర్వే విధానం, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియలో అనుసరించే విధానాలపై అధికారులు గ్రామస్థులకు సమగ్రంగా వివరించారు. రైతుల భూములకు సంబంధించిన హక్కులను పరిరక్షించడంతో పాటు భూ రికార్డులను మరింత పారదర్శకంగా, పక్కాగా రూపొందించేందుకు రీ-సర్వే దోహదపడుతుందని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, రీ-సర్వే ప్రక్రియలో అధికారులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిని అమృత్, ఉప సర్పంచ్ గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోన్ మండల కేంద్రంలో పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**సోన్, ఆగస్టు 04(ప్రజా జ్యోతి):**మంగళవారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు సంబంధించిన వివరాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులంతా క్రమం తప్పకుండా బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు కథలు చదివిపించి, ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, వారికి పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. పిల్లలకు అర్థం కాని పదాలను బోర్డు మీద రాసి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలను చదివించడం ద్వారా భాషా జ్ఞానం, సబ్జెక్టుపై నైపుణ్యం పెరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో రోజూ కొంత సమయం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు కథలు చదివించాలన్నారు. సరికొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు చదువు నేర్పిస్తే, వారికి నేర్చుకోవాలన్న ఆసక్తి కలుగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలన్నీ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ అడిగారు. భౌతిక శాస్త్ర సబ్జెక్టులో దర్పణాల పాఠంలో నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. జవాబులు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వారికి పెన్నులను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్జెక్టులోని అన్ని విషయాలు నిత్య జీవితానికి ముడిపడి ఉంటాయని, ఆ విషయాలను అన్వయించుకొని చదవడం వల్ల సారాంశం సులభంగా అర్థమయ్యి, మర్చిపోకుండా ఉంటామని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సంతోష్, ఎంపీవో ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంచేందుకు మొక్కల పంపిణీ

సావర్‌ఖేడ జీపీ ఆధ్వర్యంలో కార్యక్రమం



**కెరమేరి ఆగస్టు 4 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణలో భాగంగా కెరమేరి మండలం సావర్‌ఖేడ గ్రామపంచాయతీలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్,కావుడే తులసిరామ్ ఉప సర్పంచ్, పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. గ్రామంలో పచ్చదనం పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. "ఒక్కరు.. ఒక మొక్క నాటుదాం.. రాబోయే తరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

## సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

ఎమ్మెల్యే రామరావ్ పటేల్






**బాసర ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)**సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ సూచించారు. మంగళవారం తానూరు ఎంపీడీవో కార్యాలయం లో మండల ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచ్ లు అధికారులు కలిసి సమన్వయంతో పని చేస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతోపాటు గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో సర్పంచ్ లు లేవనెత్తిన అంశాలను 45 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి రాజకీయాలకు తీతంగా సర్పంచ్ లకు సహకరిస్తాననినే అన్నారు. సమావేశంలో అధికారులు శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో సర్పంచ్ లు ఎమ్మెల్యే సమక్షంలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీటి విడుదల







**సారంగాపూర్, ఆగస్టు 04,ప్రజా జ్యోతి** బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 100 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాల పంట పొలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు. వ్యవసాయానికి సాగునీరు అత్యంత కీలకమైన నేపథ్యంలో, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదలతో దిగువ ప్రాంతాల్లోని వేల ఎకరాల పంటలకు సాగునీటి అందు బాటు మెరుగుపడి, రైతులు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.అదేవిధంగా, స్వర్ణ ప్రాజెక్టు గేట్ల లీకేజీలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రాజెక్టు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో మరియు సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతుల అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో ఈ నీటి విడుదలను పెంచనున్నట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సర్పంచ్ మల్లేష్, మండల అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి విలాస్,జిలా దీజేపీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావు, బడి పోతన్న, వెంకటేష్, జౌళి గ్రామ సర్పంచ్ కొమ్ము సురేందర్, చెన్న రాజేశ్వర్, తిరుమల చారి, విజయ్, నారాయణ, కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు అనిల్, రైతులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అంబేద్కర్ అభయహస్తం ఎక్కడ



కాంగ్రెస్ ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలి

ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు సుంకే ప్రభాకర్ మాదిగ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 , ( ప్రజా జ్యోతి)** చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకే ప్రభాకర్ మాదిగ డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ఆయన కోరారు.రెండేళ్లు గడుస్తున్నా అంబేద్కర్ అభయహస్తం అమలు కాకపోవడం వల్ల దళితుల అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకానికి పేరు మార్చడం తప్ప, కొత్త పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అంబేద్కర్ అభయహస్తం అమలు అయ్యే వరకు ఎస్సీ, ఎస్టీల పక్షాన పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ నేప థ్యంలో ఆగస్టు 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**ఎంహెచ్‌పీఎస్ ప్రధాన డిమాండ్లు:**

**అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.**

1)ఎస్సీ రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలి.

2)నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి అందించాలి.

3)తెలంగాణ ఉద్యమకారులకు స్థలాలు కేటాయించి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

4)ఎస్సీ కార్పొరేషన్‌ను మూడు భాగాలుగా విభజించి చైర్మన్లను నియమించాలి.

5)మాదిగ జర్నలిస్టులకు స్థలాలు కేటాయించి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించాలి.

6) బెస్ట్ అవైలబుల్ స్కూల్,ఇంటర్మీడియట్,డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి ఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఆదర్ల మహేందర్, సీనియర్ నాయకులు హగ్మరే బాపురావు, సురేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలందరికి నాణ్యమైన ఆహారం అందించాలి

## గిరిజనాభివృద్ధి శాఖ విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగస్టు 4 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలోని అన్ని అంగన్వాడిల్లో చిన్నారులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలు, గిరిజనాభివృద్ధి సంస్థ విద్యాసంస్థలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లలందరికీ ప్రతిరోజు నాణ్యమైన పోషక ఆహారం అందించాలన్నారు. చిన్నారుల వికాస వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ ఉండాలన్నారు. పోషక లోపం కలిగిన పిల్లలను గుర్తించి, వారికి ప్రత్యేక పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సంబంధిత అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. తప్పనిసరిగా పిల్లల హాజరు, అందిస్తున్న ఆహారం, కల్పిస్తున్న వసతులు పరిశీలించి వివరాలన్నీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులను నియమించి అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తామని చెప్పారు. ' అభా ' గుర్తింపు కార్డుల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వలస కూలీల పిల్లలను గుర్తించి వారికి తప్పనిసరిగా పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లభించిన అంగన్వాడీ భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత వయసు ఉన్న ప్రతి చిన్నారిని అంగన్వాడిలో చేర్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యార్థులందరికీ నాణ్యమైన వసతులతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల అంశాలను చర్చించారు. ఈ సమావేశాల్లో డిటిడివో నిహారిక, సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మసులుకుంటున్నాం




## అనుమతులు పొంది పనులు చేసుకోండి

## ఇందిరమ్మ ఇండ్ల ఇతర పనులకు వ్యతిరేకులం కాము

## అటవీ శాఖ డివిజనల్ అధికారి శివకుమార్ వెల్లడి

**ఖానాపూర్ ఆగస్టు 4( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ అటవీ శాఖ డివిజనల్ పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో హైకోర్టు ఉత్తర్వుల మేరకే మసులుకుంటున్నామని అనుమతులు తీసుకొని పనులు చేసుకోవాలని అటవీశాఖ డివిజనల్ అధికారి శివకుమార్ విలేకరుల సమావేశంలో మంగళవారం సాయంత్రం అన్నారు ఈ డివిజన్లోని అటవి ప్రాంతా రేంజ్ లైన కడెం, ఉడుంపూర్, పెంబి ఇంధన్ పల్లి,పరిసర ప్రాంతాల్లో రిజర్వు ఫారెస్టు సంబంధించిన భూములు ఉండడం దీనికి హైకోర్టు స్టే ఉత్తర్వులు తోడవడంతో పలుమార్లు నోటీసులు ఇచ్చిన అనుమతులు లేకుండా కేజువెల్స్ ట్రాక్టర్లతో పనిచేస్తున్న వాటిని ఆపడం జరిగిందని స్పష్టం చేశారు ఇటీవల ప్రజల్లో సంభవిస్తున్న అటవీశాఖ అధికారులపై వ్యతిరేకతను ఆయన తోసి పుచ్చారు రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములు కానీ రోడ్లు తో పాటు సిసి రోడ్లు ఇతరత్రా పనులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని కోరారు. దీనికి ఫారెస్ట్ డివిజనల్ జిల్లా తో పాటు జిల్లా కలెక్టర్ల ద్వారా అనుమతులకు సైతం ఆయా ప్రాంత ప్రజల అవసరాలను బట్టి ఉన్న దాన్ని వినియోగించుకొని పనులు చేసుకోవాలి తప్ప పరిధి దాటి పనులు చేసుకొని ఫారెస్ట్ అధికారులను బదనాం చేస్తే జరిగే లాభం ఏమీ లేదని అన్నారు అయితే పేద ప్రజల కు కల్పిస్తున్న ఇందిరమ్మ ఇల్లు కట్టనీయకుండా వేధిస్తున్న ప్రక్రియలో అటవీ శాఖ అధికారులపై అపోహలు సృష్టించడం భావ్యం కాదని తాము అభివృద్ధి నిరోధకులము కామని తమ విధులు తాము నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూములకు పాసు పుస్తకాలు ఇచ్చాం తప్ప పట్టాలు ఇవ్వలేదని అయితే వీటిని సాగు చేసుకునే దశలో నాగళ్ళతో చేసుకోకపోగా ట్రాక్టర్లు ప్రోక్లైన్ హార్వెస్టర్ వాడడం వల్ల భూమి విస్తీర్ణం దాటి అటవీ శాఖ రిజర్వు పరిధిలోకి రైతాంగం చుచుకొచ్చే పరిస్థితి కలుగుతుందని దీంతోనే సమస్యకు ప్రజల మధ్య ఉత్పన్నం అవుతుందని తెలిపారు ఈ భూములు అటవీ శాఖ ద్వారా పొందినట్లయితే సాగు చేసుకోవడం తప్ప రిజిస్ట్రేషన్ కానీ ఇతర, క్రయవిక్రయాలకు తావు లేదని డిఎఫ్ శివకుమార్ వివరించారు ఇప్పటికైనా ప్రజలు అటవీశాఖ అధికారుల పరుదులు బాధ్యతలు హైకోర్టు ఉత్తర్వులు గుర్తించి తమకు సహకరిస్తూ సహకారం తీసుకొని లబ్ధి పొందాలని డీఎఫ్ వో శివకుమార్ విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు కోరారు

# పీచర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్.హెచ్.జీ.వి.ఓ. భవనం ప్రారంభంలి



**మామడ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**పీచర గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వయం సహాయక సంఘాల వి.ఓ. భవనాన్ని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగమ్య గోచారం

## మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 4 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో నడిపే కుటుంబాల పరిస్థితి ఆగమ్యాగోచారంగా మారిందని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టి సారించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చే శారు. ఆటో కార్మికుల హ క్కుల సాధన కోసం బీఆర్ ఎస్ పార్టీ ఆటో కార్మిక యూ నియన్ ఆధ్వర్యంలో ప్రభు త్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన బీ ఆర్ ఎస్ పార్టీ ఆటో కార్మిక యూనియన్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి జోగు రామన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి ఘ నంగా సత్కరించి, మిఠా యిలు పంచి అభినందనలు తెలిపారు. పార్టీ బలో పేతా నికి కృషి చేయడంతో పాటు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభా వంతో పనిచేయాలని సూచించారు.అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయం లో ఆటో కార్మికుల సంక్షే మానికి ప్రాధాన్యం ఇచ్చి ఆటో టాక్సులపై ఉన్న భా రం తొలగించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్సుల జారీకి చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల స మయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆటో కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. ఆటో నడిపే కుటుంబాల జీవన పరిస్థితి రోజు రోజు కూ దిగజారుతోందని, కనీ సం ప్రయాణికులు లేక అనేక మంది ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కా ర్మికులకు హామీ ఇచ్చిన రూ.12,000 ఆర్థిక సహా యాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో ఆటో కార్మి కుల సమస్యలు పరిష్కార మయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈకా ర్యక్రమంలో నాయకులు బట్ట సతీష్, అశోక్, దివిటి రాజు, దయానంద్, యూని యన్ సభ్యులు, షేక్ నయీ మ్ భాయ్, చింగం శివ,మేస్రం నారాయణ, మయూరు ల్లాకా, సిద్ధార్థ్, షేక్ రహీం, బాబు షా, అస్లాం, పస్సి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డిజిటల్ విప్లవం..

కొత్త ఎరువుల యాప్

**మామడ ఆగస్టు 05 (ప్రజా జ్యోతి)**ఃకేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎరువుల విక్రయాల కోసం ఎఫ్ఎఫ్ఎస్ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) అనే కొత్త యాప్‌ను తీసుకువస్తోంది. దీని ద్వారా యూరియా తో పాటు అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులను ఆన్‌లైన్‌లో ముందుగా బుక్ చేసుకునే సౌకర్యం లభిస్తుంది.

**ముఖ్య విశేషాలు**

**బుకింగ్ విధానం:** మొబైల్ నంబర్ లేదా ఆధార్‌తో లాగిన్ అయి భూమి, పంట వివరాలు నమోదు చేసి సమీప డీలర్ వద్ద ఎరువులు బుక్ చేసుకోవచ్చు.

**క్యూఆర్ కోడ్:** బుకింగ్ విజయవంతం కాగానే మొబైల్‌కు వచ్చే క్యూఆర్ కోడ్ లేదా మెసేజ్‌ను డీలర్‌కు చూపించి ఎరువులు పొందవచ్చు.

**లాభాలు:** దుకాణాల వద్ద గంటల తరబడి లైన్లలో నిలబడాల్సిన పని ఉండదు. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెటింగ్‌కు తావు ఉండదు. దేశంలో ఎరువుల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. రైతులు ఎరువుల కోసం దుకాణాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితిని తగ్గిస్తూ, ముందుగానే అవసరమైన ఎరువులను బుక్ చేసుకునేలా కొత్త ఫెర్టిలైజర్ యాప్‌ను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ వ్యవస్థ దేశవ్యాప్తంగా ఒకే విధానంలో అమలయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో రైతులు నేరుగా ఎరువుల దుకాణాలకు వెళ్లి అందుబాటులో ఉన్న స్టాక్ ఆధారంగా కొనుగోలు చేస్తున్నారు. అయితే కొత్త విధానంలో ముందుగా మొబైల్ యాప్‌లో నే ఎరువులను రిజర్వ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. బుకింగ్ పూర్తయిన తర్వాత నిర్ణయించిన తేదీ, సమయానికి సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులను పొందేలా వ్యవస్థ రూపొందిస్తున్నారు. దీంతో రద్దీ తగ్గడమే కాకుండా పంపిణీ మరింత క్రమబద్ధంగా జరిగే అవకాశముంది.ఈ యాప్‌ను ఉపయోగించేందు కు రైతులు ముందుగా ఆధార్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి. ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తయ్యాక భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట, అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం సమీపంలోని ఎరువుల డీలర్‌ను ఎంపిక చేసుకుని అవసరమైన ఎరువులను బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ పూర్తయ్యాక క్యూఆర్ కోడ్‌తో పాటు నిర్ధారణ సందేశం మొబైల్‌కు వస్తుంది. ఆ క్యూఆర్ కోడ్‌ను డీలర్‌కు చూపించి ఎరువులు తీసుకోవాల్సి ఉంటుంది.కొత్త యాప్‌లో మరో ముఖ్యమైన సౌకర్యం కూడా ఉండనుంది. రైతులకు సమీపంలోని ఎరువుల దుకాణాల్లో ఏ ఎరువు ఎంత పరిమాణంలో అందుబాటులో ఉందో ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో స్టాక్ లేని దుకాణాలకు




వెళ్లి సమయం వృథా చేసుకోవాల్సిన అవసరం ఉండదు. అవసరమైన ఎరువు ఎక్కడ ఉందో తెలుసుకుని నేరుగా అక్కడే బుక్ చేసుకునే వీలుంటుంది.ఎరువుల పంపిణీని పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ను అమలు చేస్తోంది. రాష్ట్రాల వారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేయడం, సబ్సిడీ నిర్వహణ, నిల్వల పర్యవేక్షణ, కొరత నివారణ, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించడంలో ఈ వ్యవస్థ కీలకంగా పనిచేస్తోంది. ఇప్పుడు తీసుకొస్తున్న కొత్త యాప్‌ను కూడా ఈ వ్యవస్థతో అనుసంధానం చేయాలని కేంద్రం భావిస్తోంది.తెలంగాణలో ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం ప్రత్యేకంగా యూరియా యాప్ అమల్లో ఉంది. ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురైనా, తర్వాత యూరియా పంపిణీని క్రమబద్ధీకరించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషించింది. రైతులు అవసరమైన యూరియాను సులభంగా పొందేందుకు ఈ విధానం ఉపయోగపడిందని అధికారులు చెబుతున్నారు.దేశవ్యాప్తంగా ఒకే తరహా విధానాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కొత్త ఫెర్టిలైజర్ యాప్‌ను తీసుకొస్తుండటంతో, రాష్ట్రాల్లో అమలవుతున్న ప్రత్యేక యాప్‌ల అవసరం తగ్గే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న యూరియా యాప్‌ను రద్దు చేసి, కేంద్రం రూపొందిస్తున్న కొత్త వ్యవస్థనే అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో ఈ యాప్‌ను దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు రైతులకు సమయానుకూలంగా ఎరువులు అందడం, పంపిణీలో గందరగోళం తగ్గడం, బ్లాక్ మార్కెటింగ్‌పై మరింత సమర్థంగా నియంత్రణ సాధించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## ప్రజాసేవే పరమావధిగా.. సమస్యల పరిష్కారంలో ముందుంటూ..

ప్రజల మన్ననలు పొందుతున్న సామాజిక కార్యకర్త సబ్బె సంతోష్

**నేరడిగొండ, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సబ్బె సంతోష్ సింగ్ ప్రజోపయోగ కార్యక్రమాలు, సామాజిక సేవలతో ప్రజల ఆదరాభిమానాలను సొంతం చేసుకుంటున్నారు. మండలంలోని పలు ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం దిశగా నిరంతరం కృషి చేస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు.

**సంతోష్ సింగ్ అందించిన ముఖ్యమైన సేవలు, పోరాటాలు:**

**తాగునీటి సౌకర్యం:**ప్రతి వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మండలంలో స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజాదరణ పొందారు.

**రైతన్నలకు అండ:** ప్రభుత్వం అందించే 'రైతుబంధు' నిధులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖాతాల్లో జమకావడం వల్ల, రైతుల పాత రుణాల కింద ఆ డబ్బులు కట్ అయి పెట్టుబడికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఈ విషయాన్ని గ్రహించిన సంతోష్ సింగ్ చొరవ తీసుకుని నిధులు నేరుగా రైతుల సొంత బ్యాంకు ఖాతాల్లో పడేలా కృషి చేశారు.

**పోడు భూముల సమస్యలు:** పోడు భూముల సాగుదారులైన రైతులకు న్యాయం జరిగే వరకు అండగా నిలిచారు.

**రెండో రేషన్ డీలర్ షాపు మంజూరు:**

మండల కేంద్రంలో ఒకే రేషన్ డీలర్ షాపు ఉండటంతో లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి, మరో డీలర్ షాపు మంజూరయ్యేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**గెజిటెడ్ సంతకాలై పోరాటం:** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులపై గెజిటెడ్ అధికారుల సంతకాలు దొరక్క నిరుపేదలు ఇబ్బంది పడుతుంటే, ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రతి గెజిటెడ్ అధికారి తప్పనిసరిగా సంతకాలు చేసేలా చర్యలు తీసుకునేలా చేశారు.

**ఆధార్ సెంటర్ పునఃప్రారంభం:** నిలిచిపోయిన స్థానిక ఆధార్ సెంటర్‌ను అధికారులతో సంప్రదింపులు జరిపి తిరిగి ప్రారంభించేలా చేశారు.

**గిరిజన యూనివర్సిటీ సాధన:** మండల కేంద్రానికి రావాల్సిన గిరిజన యూనివర్సిటీని ఇతర ప్రాంతానికి తరలించడాన్ని నిరసిస్తూ, యూనివర్సిటీ నేరడిగొండలోనే ఏర్పాటు చేయాలని ముందుండి పోరాటం చేశారు.



**ఉచిత దరఖాస్తు సేవలు:** ఎస్ ఐ ఆర్ ఫామ్‌లు, కుల ధ్రువీకరణ పత్రాలు నింపడంలో సాధారణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, స్వయంగా దరఖాస్తులు పూర్తి చేస్తూ తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న సబ్బె సంతోష్ సింగ్‌ను మండల ప్రజలు, రైతులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ శ్రీరామ్ నగర్ 246, 247 బూతుల సర్వే పూర్తి



ఖానాపూర్ ఆగస్టు 4( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ పట్టణంలోని 246,247 సర్ ప్రక్రియ 100% పూర్తి చేసామని బిఎల్వోలు చంద్రాన్ని చంద్రకళలు అన్నారు ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ లో బూతుల కు సంబంధించిన ఓటర్ల జాబితాలోని మిస్ అయిన డబుల్ చనిపోయిన ఫోటోలను గుర్తించి సర్ పూర్తి చేసామని తెలి పారు ఇందులో బూత్ నాయకులు దివాకర్ చంద్రహాస్ లింగేష్ భీమేశ్వర్ అల్లాడి వెంకటేశ్వర్లు హైందల జనార్దన్ కందుకూరి మణికంఠ పిసర రామచందర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల బలోపేతమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



లక్ష్మణ చాంద, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) మండలంలోని పీచర గ్రామంలో మంగళవారం రోజున నిర్మల్ ఎమ్మెల్యే బీ జే ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి 10 లక్షల రూపాయల నిధులతో మహిళా స్వయం సహాయక సంఘ భవనాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళా సంఘాల బలోపేతం గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. స్వయం సహాయక సంఘాలకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ గాండ్ల చిన్నయ్య, గ్రామ సర్పంచ్ లు తిప్పని రాజేశ్వర్, ఓస కవిత రాజు, నాయకులు అద్వాల రమేష్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో వనజ, మహిళా సంఘాల అధ్యక్షురాలు గంగామణి,బీ జే పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటకు నష్ట పరిహారం

**పోడు సాగుకు ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలి**

**అఖిల భారత ఐక్య రైతు సంఘం, తాసిల్దార్ కు వినతి**



ఖానాపూర్ ఆగస్టు 4( ప్రజా జ్యోతి ) ఖరీఫ్ సీజన్ ఆరంభంలో విత్తనాలు వేసి వర్షాలు పడక నష్టపోయిన భూములకు పరిహారం చెల్లించాలని, పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు ట్రాక్టర్లను అనుమతించాలని ఖానాపూర్ తాసిల్దార్ సుజాత రెడ్డికి అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నందిరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు అటవీ శాఖ గిరిజన రైతుల పట్ల ట్రాక్టర్లు దోజర్లు వాడొద్దంటూ హెచ్చ రికలు జారీ చేయడం మానుకోవాలన్నారు కార్యక్రమంలో నర్సింగ్ రావు జక్కుల రాజన్న అడ్డగట్ల శంకర్ మచ్చ మనోహర్ గోనే లచ్చన్న లింగాల శంకర్ సెల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు

## మహారాష్ట్ర సరిహద్దుల్లో పోలీసుల విస్తృత తనిఖీలు

**నేరాల నియంత్రణకు చెక్‌పోస్టులు, పికెట్ల ఏర్పాటు**



బాసర, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) జిల్లా సరిహద్దుల్లో నేరాల నియంత్రణను మరింత పటిష్ఠం చేసేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించా రు.బైంసా ఏఎస్పీ పర్యవేక్షణలో బాసర సీఐ దీపక్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. బిద్రెల్లి నుంచి ధర్మాబాద్, బాసర నుంచి నయాగామ్‌కు వెళ్లే రహదారులపై చెక్‌పోస్టులు, పికెట్లు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా బాసర రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి వారి వేలిముద్రలను సేకరించారు. నేర నియంత్రణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువ హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలి

**లింగాపూర్ లో గోడ ప్రతుల ఆవిష్కరణ**



ఖానాపూర్ ఆగస్టు 4( ప్రజా జ్యోతి ) కడెం మండలంలోని లింగా పూర్ గ్రామంలో మంగళవారం యువ హిందూ సమ్మేళన కార్యక్ర మం గోడప్రతులను విడుదల చేశారు ఈ నెల 9న ఖానాపూర్ పట్టణంలోని సీఎం రావు గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ సర్పంచ్ కుమ్మరి రంజిత్ సిద్ధు వంశీ లతోపాటు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ బాధ్యులు పడాల ప్రభాకర్ కొండాడి గంగారావు కాశి వేణి ప్రణయ్ తుమ్మలపల్లి సంకేత్ వర్ధన్ అడిదెల శరత్ మని చరణ్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు ముర్రుపాలే శ్రీరామరక్ష



లక్ష్మణ చాంద, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకొని చామనపల్లి గ్రామంలో మంగళ వారం రోజున అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టగానే శిశువుకు తల్లులు ముర్రు పాలను అందించాలని ముర్రుపాలే శ్రీరామరక్ష అని అన్నారు. తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం అందించాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, అంగన్వాడీలు గంగా మణి, రత్నమాల, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

## మామడ మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మంజూరు చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన కూచాడి శ్రీహరి రావు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4, ( ప్రజాజ్యోతి ) నిర్మల్ నియోజక వర్గంలోని మామడ మండలానికి చెందిన మామడ, దిమ్మదుర్తి, కప్పన్‌పల్లి, పొన్కాల్ గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ (ఎల్ఐ) పథకాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా గ్రామాల రైతులకు సాగునీటి కొరత తీవ్రంగా ఉందని, సమీపంలో ఉన్న సదర్మట్ బ్యారేజ్, సరస్వతి కాలువ, తుర్కం చెరువు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి, డీపీఆర్ సిద్ధం చేసి, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రతిపాదనపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని శ్రీహరి రావు విజ్ఞప్తి చేశారు.వారితో పాటు నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి ,కాలగిరి గంగారెడ్డి,లింగ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సయ్యాద్ అన్వర్, మాజీ ఎంపీటీసీ నల్లుర్తి సీను తదితరులు ఉన్నారు

## అడవి పందులను తరలిస్తున్న బొలెరో పట్టివేత..



బాసర, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) బాసర గోదావరి వద్ద ఉన్న అటవీశాఖ చెక్‌పోస్ట్‌లో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో అడవి పందులను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని అటవీశాఖ అధికారులు పట్టుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి సిద్దిపేటకు సుమారు 23 అడవి పందులను బొలెరో వాహనంలో తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వాహనంతో పాటు ఇద్దరినీ బైంసా అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి ఎం. శంకర్ తెలిపారు సుమారు 23 అడవి పందులను బొలెరో వాహనంలో తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వాహనంతో పాటు ఇద్దరినీ బైంసా అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు డిప్యూటీ రేంజ్ అధికారి ఎం. శంకర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న అడవి పందులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వాటిని అటవీ ప్రాంతంలో వదిలివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఫారెస్ట్ బీట్ అధికారులు శివ, సంజయ్, చెక్‌పోస్ట్ వాచర్లు సద్దాం, నరేంద్ర, అనిమల్ ట్రాకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే ల క్ష్యం**

**15 లోగా కమిటీల ప్రక్రియ పూర్తి కావాలి**

**మాజీ ఎంపీ సోయంబాపూ రావు**





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 4 (ప్రజా జ్యోతి)** ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా మండల కమిటీలను ఈనెల 15లోగా పూర్తి చేయాలని మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేప ట్టిన 'సంఘటన్ శ్రీజన్ అభి యాన్ ' కార్యక్రమంలో భా గంగా మాజీ ఎంపీ సోయం బాపూరావు ఆదిలాబాద్ జిల్లాలో విస్తృత పర్యటన చే పట్టారు. జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్, బోథ్ నియో జకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్‌లతో కలిసి ఆయన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీల ఏర్పా టు పార్టీ బలోపేతంపై స్థానిక నాయకులకు దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సో యం బాపూరావు మాట్లాడుతూ నూతన మండల కమి టీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులే కుండా అందరినీ కలుపు కొనిపోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండా లని, ఇందులో ఇద్దరు ఉపా ధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్ర టరీలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీ లలో మహిళా నాయకుల కు, కార్యకర్తలకు తగిన ప్రా ధాన్యత కల్పించాలన్నారు. సీనియర్ నాయకులు, మా జీ జెడ్పీటీసీలు, మాజీ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ల అనుభ వాన్ని ఉపయోగించు కునే లా ప్రతి మండలంలో 'పొలి టికల్ అఫైర్స్ కమిటీ' ని ప్ర త్యేకంగా ఏర్పాటు చేయాల ని ఆదేశించారు. జిల్లా వ్యా ప్తంగా అన్ని మండల కమి టీల ఏర్పాటు ప్రక్రియను ఆ గస్టు 15లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. అలాగే గ్రామ స్థాయి పూర్తిస్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలి పారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలపై అంకితా భావంతో పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితం గా గుగుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శిల, గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నర సయ్య, బోథ్ మార్కెట్ కమి టీ చేర్మెన్ మల్లెపూల సత్య నారాయణ, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి సాజీద్ ఖాన్, మాజీ మార్కె ట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అనీష్, అశ్విన్ రెడ్డి, మాజీ తలమడుగు జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, మాజీ తలమడుగు ఎంపీపి కళ్యాణం రాజేశ్వర్, అంబకంటి అశోక్, బుపెల్లి శ్రీధర్, మండల నా యకులు తొడసం దవులత్ రావు, మల్యాల కరుణాకర్, బద్దం పోతరెడ్డి, ఆడే జైపాల్, అనుపట్ల సంజీవ్, ప్రకాష్ రావు, కౌడల నారాయణ, సద్దాం, మహిళ నాయకులు సుశీల, అనసూయ, షిమెందర్ రెడ్డి, రాంచందర్ రావు, ఎడిపెల్లి లస్మన్న, కొ త్తపల్లి పోతాయ్య, కొంద్రా సురేష్,తదితరులు పాల్గొ న్నారు.

# గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టత లక్ష్యం

**వర్గ విభేదాల కు తావు లే కుండా మండల కమిటీలు**

**డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్**



**తలమడుగు, ఆగష్టు 4 (ప్రజా జ్యోతి)** గ్రామ స్థాయిలో పార్టీ పటి ష్టత లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఎలాంటి వర్గ విభేదాల కు తావులే కుండా మండల కమిటీ నియమకాలు చేపడుతున్నా మని డిసిసి అధ్యక్షుడు నరే ష్ జాదవ్ స్పష్టం చేశారు. తలమడుగు మండల పార్టీ స ర్వసభ్య సమావేశంలో డిసి సి అధ్యక్షుడు డా నరేష్ జా దవ్ ముఖ్య అతిథిగా పా ల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా జిల్లాలో విస్తృత పర్యటన చేస్తున్న డా నరేష్ జాదవ్ మంగళ వారం మాజీ ఎంపీ సోయం బాపు రావు , బోథ్ నియోజ కవర్గం ఇంచార్జి ఆడే గజేందర్‌లతో కలిసి ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో తలమ డుగు మండలంలోని ఉండం గ్రామంలో కాంగ్రెస్ నా యకులు రామచంద్ర దేశ్ ముఖ్ నివాసంలో పార్టీ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వ ర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపు కొని పోవాలని, సామాజిక న్యా యం పాటిస్తూ పారదర్శకం గా కమిటీలను సిద్ధం చేయా లని సూచించారు. ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండా లని సూచించారు.ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలు గురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్రటరీలు) ఎగ్జి క్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. సీనియర్ నాయ కులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ డైరె క్టర్ల అనుభవాన్ని ఉపయో గించుకునేలా ప్రతి మండలంలో 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' (పిఏసి)నిప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదే శించారు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏ ర్పాటు ప్రక్రియను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. అలాగే గ్రామస్థాయి బూత్ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల స మస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా గ్రంథాల య చైర్మన్ మల్లెపూల నరసయ్య ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి సాజీద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, జి ల్లా మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి గారు, ఇచ్చోడ ఆత్మ కమిటీ చైర్మన్ కౌడల నారా యణ, జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షులు బాబన్న , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డీసీ సీ బోథ్ అబ్జర్వర్ సుధాకర్ గౌడ్, మాజీ ఎంపీపి కళ్యా ణం రాజేశ్వర్, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అంబ కంటి అశోక్ , బూపెల్లి శ్రీధర్, మండ ల అధ్యక్షులు కాస్లాల ప్రతా ప్, ఉండం గ్రామ సర్పంచ్ మహేందర్, యూత్ కాంగ్రెస్ బూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం పోత రెడ్డి, జిల్లా కాంగ్రె స్ జనరల్ సెక్రెటరీ అక్తర్ అలీ, బండి దేవదాస్ చారి, అనుపట్ల సంజీవ్, ప్రకాష్‌రావు, వెంకట్ యాదవ్,ఉప సర్పంచ్ ఎస్ కే రఫీక్, రాం చందర్ రావు, ఎడిపెల్లిలస్మ న్న, కొత్తపల్లి పోతయ్య, కొంద్రా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సోనాల మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డిసిసి డా నరేష్ జాదవ్



**సోనాల, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విస్తృత పర్యటన చేస్తున్న డా నరేష్ జాదవ్ ఈరోజు మాజీ ఎంపీ సోయం బాపు రావు, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ తో కలిసి ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో సోనాలా మండలం కేంద్రంలో ని బస్టాండ్ ఏరియాలోని నూతన కాంగ్రెస్ పార్టీ భవనం వద్ద నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకం లో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని పోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండాలి. ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్రటరీలు) మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు, కార్యకర్తల కు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేలా ప్రతి మండలంలో 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15 లోగా పూర్తి చేయాలని గడువు విధించారు.అలాగే గ్రామస్థాయి బూత్ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పార్టీ అభివృ ద్ధికి, ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకు డిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గు గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాజీ డిసిసి సాజీద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి బోత్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి , బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పీఏసీ మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డీసీసీ బోత్ అబ్జర్వర్ సుధాకర్ గౌడ్ బుపెల్లి శ్రీధర్ యూత్ కాంగ్రెస్ బూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బద్దం పోత రెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మల్యాల కరుణాకర్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు అక్తర్ అలీ బండి దేవదాస్ చారి ,లక్ష్మా రెడ్డి ,కాంగ్రెసు పార్టీ సెక్రటరీ బద్దం పురుషోత్తం రెడ్డి కడే సంతోష్ పాల్గొ న్నారు.అలాగే సోనాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల పోతన్న ,బోథ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనిశ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీలు లోలపు పోశెట్టి గారు, హరి సింగ్ బోథ్ మార్కెట్ డైరెక్టర్లు జుంగల భోజన్న సోమన్న సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వినోద్ సోనాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అనిల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడాల శేఖర్ నరోత్తం రెడ్డి సుదర్శన్ గారు, రవి విజయ్ భాస్కర్ రెడ్డి కసిరే పోతన్న చెట్లపల్లి అశోక్ మద్దేల మహేష్, బోరిగాపు రాజారాం మెహమూద్ ఖాన్ అమృ త్ రావు పటేల్ సోనాలా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యసన రహిత సమాజంతోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 4,( ప్రజా జ్యోతి)** ఆరోగ్యకరమైన యువతే తెలంగాణ రైజింగ్, వికసిత్ భారత్‌కు అసలైన బలమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని బ్రహ్మకు మారీస్ నిలయంలో బ్రహ్మ కుమారీస్ ఈశ్వరయ్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ చేపట్టిన 10 కోట్ల మంది వ్యసనముక్తి ప్ర తిజ్ఞ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ మత్తు పదార్థాలంటే కేవలం గంజాయి, కొకైన్ మాత్రమే కాదని, మద్యం, పొగాకు, జర్దా వంటి చిన్న అలవాట్లు కూడా తీవ్ర వ్య సనాలుగా మారి జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, మొబైల్ ఫోన్ల అతిగా వాడకం వంటి డిజిటల్ వ్యసనాలు కూడా యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేర్కొన్న సామాజిక పాపాలను గుర్తు చేస్తూ విద్యతో పాటు విలువలు, వ్యక్తిత్వ వికాసం ప్రతి ఒక్క రికీ అవసరమన్నారు. వి ద్యార్థులు ఉదయాన్నే లేవడం, యోగా, ధ్యానం వంటి మంచి దినచర్యలను అలవర్చుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యసన విము క్తిపై అవగాహన కల్పించే దుకు ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఈ ప్రతిజ్ఞా కార్యక్రమం రానున్న 15 రోజుల పాటు విస్తృతంగా కొనసాగుతుందని తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడు తూ, వ్యసనాలకు దూరంగా ఉండటమే ఆరోగ్యవంత మైన జీవితానికి పునాది అని అన్నారు. చెడు అలవాట్లు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని, ఆలోచనా విధానాన్ని దెబ్బతీ స్తాయని చెప్పారు. ప్రస్తుత యువత వ్యసనాల బారిన పడి ఆవేశానికి, కోపానికి లోనవుతున్నారని, ఇది కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసు కుంటూ, పెద్దలను గౌరవిస్తూ, సంయమనంతో ప్రవర్తించాలని కోరారు. అనం తరం నశా ముక్త్ భరాత్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే అతిధులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, డీఈవో మాధవి, డిఐఈఓ గణేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఆర్టీ సీ డిప్యూటీ రీజనల్ మేనే జర్ రామాయ్య, బ్రహ్మకు మారి నిర్వాహకులు రేవతి, దిల్‌రెడ్డి, లెక్రాజ్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి విభాగంలో జాతీయ అవార్డు అందుకున్న రాజన్న ఫౌండేషన్

**తిరుపతి** సీఎస్ఆర్ టైమ్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన 13వ జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఆ పర్యావరణ, సామాజిక, సుపరిపాలన సదస్సు మరియు అవార్డులు?2026లో గ్రామీణ ఆ మౌలిక సదుపాయాల అభివృద్ధి (గ్రామాభివృద్ధి) విభాగంలో రాజన్న ఫౌండేషన్ ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డును అందుకుంది.ఈ అవార్డును రాజన్న ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని భారతదేశంలోని రొమేనియా రాయబారి సెనా లతీఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ మాజీ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి భాస్కర్ ఛటర్జీ చేతుల మీదుగా అందుకున్నారు.విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రంగాల్లో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్, రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి పట్ల మా నిబద్ధతకు ఈ జాతీయ అవార్డు గుర్తింపుగా నిలిచింది. ఈ గౌరవాన్ని మా ఉద్యోగులు, భాగస్వాములు, గ్రామీణ ప్రజలకు అంకితం చేస్తున్నాం. సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా 'వికసిత్ భారత్?2047' లక్ష్య సాధనకు రాజన్న ఫౌండేషన్ తన సేవలను మరింత విస్తరిస్తుంది" అని అన్నారు. ' .

## చండీపురా వైరస్‌తో 22 మంది చిన్నారుల మృతి

గుజరాత్‌లో చండీపురా వైరస్ వ్యాప్తి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటి వరకు 22 మంది చిన్నారులు మృతి చెందారు. మరో ఏడుగురు చిన్నారులు ఐసీయూలో చికిత్స పొందుతుండగా, 35 మందికి వైరస్ నిర్ధారణైంది. శాండ్ ఫ్లై అనే చిన్న ఈగ ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తున్నట్లు వైద్య అధికారులు వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీ చేపడుతున్నారు. చిన్నారుల్లో జ్వరం, నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పెళ్లైన నెలకే పాము కాటుతో నవవరుడు మృతి

**పత్తికొండ** సంబరాల్లో మునిగితేలాల్సిన ఆ ఇంట్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకుంది. నూరేళ్ల పంటగా భావించి వేసిన తాళి ముడి వేసి నెల రోజులు కూడా కాకముందే పాము కాటుకు గురై నవవరుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకెళ్తే స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హోసూర్ గ్రామానికి చెందిన మాలరవి దేవనకొండకు చెందిన లక్ష్మీతో నెల కిందట ఎంతో వైభవంగా వివాహం జరిగింది.

## సోనాలలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**సోనాల, ఆగస్టు 04 (ప్రజాజ్యోతి):** తల్లి పాలు బిడ్డకు అమృతం తో సమానమని, శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని స్థానిక అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగం గా మంగళవారం సోనాలలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లి పాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా నాయకులు లోలపు పోశెట్టి మాట్లాడుతూ... బిడ్డ జన్మించిన గంటలోనే ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమ ని, దీనివల్ల బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొ న్నారు. మొదటి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఎలాంటి ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉపయోగపడుతుం దని వివరించారు.? ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాషట్టి సుదర్శన్ మరియు స్థానిక అంగన్‌వాడీ టీచర్లు వనజ, అశ్విని, సులోచన, వసుంధర, కృష్ణవేణి పాల్గొన్నారు.

## అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం

**సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్.**

**సి.బెళగల్ :** సి.బెళగల్: రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ముడుమాల, ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి, వేరుశనగ, కూరగాయలు, జీలుగ పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు మోనోక్రాపింగ్ (ఒకే పంట సాగు) విధానాన్ని విడిచిపెట్టి ప్రధాన పంటతో పాటు రెండు లేదా అంతకంటే ఎక్కువ అంతర పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా పత్తి పంటలో పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను సాగు చేస్తే ప్రధాన పంటతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.అంతర పంటల వల్ల రైతులకు ఆర్థిక లాభమే కాకుండా, పశువులకు నాణ్యమైన మేత కూడా లభిస్తుందని చెప్పారు. అలాగే నవధాన్యాల విత్తనాలను పొలంలో చల్లడం వల్ల వర్షాలు కురిసిన తర్వాత అవి మొలకెత్తి భూమిని కప్పి ఉంచడంతో కలుపు మొక్కల పెరుగుదల తగ్గడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి ప్రధాన పంటకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రతి రైతు తమ పొలం గట్ల (ఫార్మ్ బండ్స్) వద్ద కనీసం ఎకరానికి ఒక మొక్క చొప్పున కానుగ, వేప, మామిడి, టెంకాయ వంటి చెట్లను నాటాలని ఆయన సూచించారు. ఇవి భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరులుగా కూడా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ముడుమాల గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వద్ద 10 కిలోల నవధాన్యాల కిట్ రూ.800కు అందుబాటులో ఉందని, ఆసక్తి ఉన్న రైతులు వాటిని తీసుకుని తమ పొలాల్లో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు హిమబిందు, నాగశిరీష, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆఫ్రిన్, విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రవిసాగర్, శేఖర్, వీరన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.